



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 4 సెప్టెంబర్ 2025 పేజీలు 8





## మద్యం మత్తులో.. ట్రాఫిక్ కానిస్టేబుల్

# ప్రియురాలి వీరంగం

- డాబాకోట్లు సెంటర్‌లో ఇరువురు కొట్టుకున్న వైనం..
- ఆపిన నైట్ డ్యూటీ విధుల్లో ఉన్న కానిస్టేబుల్..
- ట్రాఫిక్ కానిస్టేబుల్, అతని ప్రియురాలిని స్టేషన్‌కు తరలించేందుకు యత్నం
- అడ్డం తిరిగిన మహిళ.. ఫలితంగా విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సస్పెన్షన్

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** తెల్లవారుజామున సరిగ్గా 3 గంటల 45 నిముషాలకు 4 వ ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వ్యక్తికి అతని ప్రియురాలిగా చెప్పుకొంటున్న మహిళకు మధ్య మద్యం మత్తులో వాగ్వాదం. ఇద్దరు అందరూ చూస్తుండగానే కొట్టుకున్న వైనం.. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వారిని అదుపుచేసే ప్రయత్నం.. ఆపండన్న వీనకుండా మరీ రచ్చ చేస్తుండడంతో స్టేషన్‌కు తీసుకెళ్ళేందుకు రెడీ అవ్వగా అడ్డం తిరిగిన ట్రాఫిక్ కానిస్టేబుల్ అతని ప్రియురాలు.. కానిస్టేబుల్ పై రివర్స్ .... చొక్కా పట్టుకొని నన్నే పక్కకు మిగతా 2లో



## ప్రకృతి సేద్యంలో జిల్లాను నెం.1గా నిలబెట్టాలి

- విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- సచివాలయం యూనిట్‌గా జీవామృతాలపై అవగాహన పెంచాలి
- సాగు ఖర్చులు తగ్గి.. అన్నదాతకు ఆదాయాలు పెరగాలి

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ : ప్రతి గ్రామంలో రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించాలని, శాస్త్రీయ ఆధారాలతో అపోహలను తొలగించి, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రకృతి సాగు దిశగా చేయిపట్టి నడిపించాలని, ఇందుకు అవసరమైన సహాయసహకారాలు మిగతా 2లో...

ఎటువంటి లోటుపాట్లు లేకుండా

## భూముల రీ సర్వే పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** వ్యవసాయ భూముల రీ సర్వే కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పామర్రు నియోజకవర్గం లోనీ పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో జరిగిన వ్యవసాయ భూముల రీ సర్వే కార్యక్రమ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన రీ సర్వే రికార్డులు, ఎల్పిఎం రికార్డులు, రైతుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో వాస్తవం ఏ విధంగా ఉందో గమనించి సరిహద్దులు సరిగా గుర్తించి, హెచ్చుతగ్గులు ఉంటే సరిచేయాలన్నారు. ఎక్కడైనా రైతుల అభ్యంతరాలు ఉంటే ఎలా పరిష్కరించారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ తాము గోపువానిపాలెం సొసైటీ నుండి యూరియా తెచ్చుకున్నామని, ఎకరాకు 3 బస్తాల యూరియా అవసరం ఉందని, యూరియా ఇంకా సరఫరాచేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మిగతా 2లో...



## ప్రభుత్వ సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగండి

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

- అంగలూరు బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాము
- రాష్ట్ర ఉత్తమ పాఠశాల అవార్డుకు ఎమ్మెల్యే రాము అభినందనలు

గుడ్లవల్లేరు సెప్టెంబరు 3 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విద్య వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి, చిన్నారుల భవితకు బంగారు బాట వేస్తున్న మంత్రి లోకేష్ కు అయన ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ఉత్తమ పాఠశాలగా ఇటీవల సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న మండలంలోని అంగలూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము 2లో..

## తప్పులు లేకుండా భూ రికార్డులు జాగ్రత్తగా తయారు చేయాలి 2

(మొదటిపేజీ తరువాయి)



## ఎటువంటి లోటుపాట్లు లేకుండా భూముల రీ సర్వే పూర్తి చేయండి

దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజరు మురళీ కిషోర్‌తో ఫోన్లో మాట్లాడి యూరియా సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఉయ్యూరు ఆర్డిఓ బి.ఎస్.హేలా షారోన్, తహసిల్దార్ నవీన్ కుమార్, సచివాలయం వీఆర్వో హేమ, పంచాయితీ కార్యదర్శి స్మైలీ, డిజిటల్ సహాయకులు శివకుమార్, సంక్షేమ కార్యదర్శి హేమ నవ్య శ్రీ, మహిళా సంరక్షణ కార్యదర్శి కె.పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

## ప్రకృతి సేద్యంలో జిల్లాను నెం.1గా నిలబెట్టాలి





ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీ సీఎన్ఎఫ్), నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్)పై బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామ సచివాలయం యూనిట్‌గా ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ఘన, ద్రవ జీవామృతాల తయారీ, వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి సేద్య విధానాలు నేలసారం తగ్గకుండా. పంటకు సత్తువనిస్తాయని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయన్నారు. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులనూ తట్టుకునే సామర్థ్యం ఈ విధానాల పంటలకు ఉంటుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, వాతావరణ స్థితిస్థాపకతలకు అనుగుణంగా రైతులకు ఖర్చు తగ్గించి నికరాదాయం పెంచే విధంగా ప్రకృతి సేద్య విధానాలతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎన్ఎంఎన్ఎఫ్ అనేది కేంద్ర ప్రాయోజత పథకమని.. ఇది వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తోందని.. దీనిద్వారా శాస్త్రీయంగా నిర్ధారించిన పద్ధతులను ఉపయో గించి సుస్థిరత, వాతావరణ అనుకూలిత, సురక్షిత ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. జిల్లాస్థాయిలో ప్రస్తుతం 149 వీవోలు పనిచేస్తున్నాయని.. వీటిలో 94 వీవోలను ఎన్ఎంఎన్ఎఫ్ కింద తీసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, కేవీకేలు, విశ్వవిద్యాలయాలు, కృషి సఖీస్ తదితరాలు భాగస్వాములుగా ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి ప్రకృతి వ్యవసాయం - వివిధ పంటల్లో పురుగులు/తెగుళ్ల యాజమాన్య దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. హనుమంతరావు, ఏటీఎంఏ ఏడీ టి.మాధవీలత, కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎం.రవికిశోర్, ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ టీమ్ లీడర్ సీహెచ్ చంద్రశేఖర్, ఆర్.అరుణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రియురాలి వీరంగం

(మొదటిపేజీ తరువాయి)

రమ్మంటావా అంటూ కానిస్టేబుల్ ను దుర్భాషలాడిన మహిళ వీడియో వైరల్ కావడంతో స్పందించిన సిపి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ను, ప్రియుడైన 4 వ ట్రాపిక్ కానిస్టేబుల్ ను ఇద్దరిని సస్పెండ్ చేశారు. ఇక వివరాల్లోకి వెళితే పోలీసుల కధనం.. స్థానికులు అందించిన సమాచారం మేరకు డాబాకొట్లు సెంటర్‌లో తెల్లవారుజామున 3.30 నిముషాలకు సదరు మహిళ మద్యం మత్తులో వెల్తుండగా నైట్ డ్యూటీ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఆపి ఒంటరిగా ఎక్కడికి వెల్తున్నావంటూ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఆ మహిళ మద్యం మత్తులో ఉండడంతో జాగ్రత్త చెప్పి తన హొంగార్డు తో కలిసి అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. తీరా ఆ మహిళ 4 వ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇద్దరు సింగినగర్ వంతెన పైకి ఎక్కే వద్ద గొడవపడుతున్నారు అని సమాచారం రావడంతో అక్కడి కి వెళ్ళిన విధుల్లో ఉన్న అజిత్ సింగినగర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న నైట్ బీట్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు వారిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నించారని స్థానికులు చెబుతున్నారు. తీరా సదరు మహిళ తో గొడవ పడుతున్న వ్యక్తి 4 వ ట్రాఫిక్ కానిస్టేబుల్ గా గుర్తించారు. వెంటనే వారిని అక్కడినుంచి వెళ్ళిపోమని చెప్పినా వినకపోవడంతో సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్ ను స్టేషన్ స్టేషన్ కు తరలించేందుకు ప్రయత్నించగా మద్యం మత్తులో ఉన్న మహిళ వీరంగమాడింది. నన్నే పక్కకు రమ్మంటావా అంటూ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ చొక్కా పట్టుకొని అతన్ని దుర్భాషలాడడమే కాకుండా చెంపలు వాయించింది. దీంతో చేసేదేమీ లేక విధుల్లో ఉన్న కానిస్టేబుల్ డ్యూటీలో ఉన్నానని చెప్పినా వినకపోవడం ఇంతలో కొంతమంది వీడియోలు తీస్తుండడం ఆ తర్వాత జీపు రావడంతో మహిళ కళ్ళు తిరిగి కిందకు పడిపోయింది. వెంటనే ఆమెను దగ్గరలోని ఆర్ ఎంపి డాక్టర్ వద్దకు తీసుకెళ్లి ఫస్ట్ ఎయిడ్ చేపించిన అనంతరం ఆమెను ఇంటి వద్ద దింపారు. అయితే ట్రాఫిక్ కానిస్టేబుల్ ను జీపులో అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే సోషల్ మీడియాలో ఇద్దరు కానిస్టేబుళ్ళు మహిళతో కాలర్ పట్టుకున్న వీడియాతో స్పందించిన సిపి ఇద్దరిని సస్పెండ్ చేశారు. అయితే సదరు ట్రాపిక్ కానిస్టేబుల్ కు గతంలోనే ఒక మహిళతో వివాహమైందని, వివాహేతర సంబంధంతో ఇంటికి కూడా వెళ్లడం లేదని అతని భార్య స్టేషన్ చుట్టూ తిరిగి తనకు న్యాయం చేయమని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే స్థానికులు కూడా అజిత్ సింగినగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరరరావు ది తప్పేమీ లేదన్నట్లు పోలీసులకిచ్చిన రిపోర్టులో కూడా పొందుపరిచినట్లు సమాచారం. **చూడాలి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కోటేశ్వరరావు సస్పెన్షన్ పై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారనేది...**

# ప్రభుత్వ సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగండి

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం మధ్యాహ్నం పర్యటించారు. ఎమ్మెల్యే రాము పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టిన వెంటనే వందలాదిగా విద్యార్థినిలు ఆకాశమే హద్దుగా ఆయనను చుట్టుముట్టి, పలకరించే ప్రయత్నం చేశారు. విద్యార్థినీల ఉత్సాహాన్ని చూసిన ఎమ్మెల్యే రాము ఓపికగా ప్రతి ఒక్క విద్యార్థినిను ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం అందించారు. విద్యార్థుల మధ్య కూర్చుని మధ్యాహ్నం భోజనం రుచి చూస్తూ ఎమ్మెల్యే రాము అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు పోటీలు పడి సమాధానాలు చెప్పారు. తన సరదా మాటలతో ఎమ్మెల్యే రాము నవ్వులు పూయించడంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నేడు విద్యార్థినిల ఆప్యాయత చూస్తుంటే చెప్పలేని ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఆడపిల్లలు ఏ ఒక్క విషయంలో తక్కువ కాదన్న మాటలను నిజం చేస్తూ వారిలో స్ఫూర్తిని నింపేలా,పాఠశాలలో చదువుతోపాటుగా ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ ఇవ్వడం మంచి విషయం అన్నారు. అంగలూరు పాఠశాల స్ఫూర్తితో నియోజకవర్గంలో మరిన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా రూపాంతరం చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకొని మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చ్ఛేశారు. ఇటీవల స్పోర్ట్స్ డే, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. జగన్మోహన్రావు, కర్ర సాము విద్య గురువు ముక్కు సోమేశ్వరరావులను ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎంఈఓ గోపాలరావు, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, పి.వినయ్ కుమార్, గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, మేక శ్రీనుబాబు, బొర్రా ధనకోటేశ్వరరావు, త్రిపురనేని ప్రసాద్, లక్ష్మీ నరసింహ రాజు, అనగాని స్వామి, మెరుగుమాల బాలు, గుర్రుపతి నాని, పంది సుబ్రమణ్యం, బొర్రా శ్రీహరి, అనగాని నాగేంద్రబాబు, పోలగాని వాసు, బాబి, తిరుమల కొండ, బాలాజీ, బండి బుజ్జి బాబు, శ్రీనాథ్, ఫణి, శ్రీకాంత్, చిరుమల కొండ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా భూ రికార్డులు జాగ్రత్తగా తయారు చేయాలి







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి ఎలాంటి తప్పులు లేకుండా భూ రికార్డులు జాగ్రత్తగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం కంకిపాడులోని శ్రీకృష్ణ కల్యాణ మండపంలో గుడివాడ, ఉయ్యూరు డివిజన్ల అధికారులు, సిబ్బందికి నిర్వహించిన డివిజనల్ స్థాయి స్వామిత్వ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో భూ తగాదాలను నివారించుటకు రాష్ట్ర ప్రభుత్వం స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.

స్వామిత్వ సర్వే చాలా కీలకమైన పని అని, ప్రతి ఇంటిని, భూమిని సరిహద్దులతో గుర్తించి సర్వే నంబరు ఇచ్చి ఎవరికి చెందినదని నిర్ధారించాలన్నారు.రాబోయే రోజుల్లో దీనిపై ఎక్కువ పరిశీలన జరుగుతుందన్నారు. భవిష్యత్తులో చాలా అవసరం ఉంటుందని చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమన్నారు. స్వామిత్వ సర్వే రికార్డులు మదర్ రికార్డు అవుతుందని, ఆ సర్వేలో తప్పులు ఉంటే భవిష్యత్తులో గొడవలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.మండల స్థాయిలో జరుగుతున్న స్వామిత్వ సర్వే కార్యక్రమంలో ఎంపీడీవోలు,డిప్యూటీ ఎంపీడీవోలు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు ఒక జట్టుగా కలిసికట్టుగా పని చేయాలన్నారు. డి ఎల్ డి వో లు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి స్వామిత్వ సర్వే ఎలా జరుగుతుందో గమనించాలని, ఎవరికైనా ఎక్కడైనా అనుమానాలు వస్తే ఎప్పటికప్పుడు స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం తయారు చేస్తున్న భూ రికార్డులు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా తప్పులు లేకుండా చాలా జాగ్రత్త వహించి చేయాలన్నారు.గతంలో భూములు కొలత కొలవాలంటే గొలుసుల ద్వారానో, టేపుల ద్వారాను కొలిచేవారని, ప్రస్తుతం రోవర్లను ఉపయోగించి చేస్తున్నారన్నారు.అంతేకాకుండా గతంలో 5 శాతం హెచ్చుతగ్గులు ఉండవచ్చని, ప్రస్తుతం సాంకేతికత సహాయంతో చేస్తున్న సర్వేలో ఖచ్చితత్వంతో సరైన కొలతలు ఉంటాయన్నారు.

ఇళ్ళ యజమానులకు 9(2)నోటీసులు ఇచ్చి వారి నుండి అభ్యంతరాలు స్వీకరించి డాక్యుమెంట్లు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు భవిష్యత్తులో ఎలాంటి తగాదాలు రాకుండా ఆర్.ఎస్. డి.టి.ల స్పీకింగ్ ఆర్డర్లను కూడా నమోదు చేయాలన్నారు. ఏ రోజు గ్రౌండ్ ట్రూథింగ్ చేస్తారో అదే రోజున వెక్టరైజేషన్ కూడా పూర్తి చేస్తే చాలావరకు రికార్డులు స్పష్టంగా ఉంటాయన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ వ్యవసాయ భూముల సర్వే చేసిన విధంగా స్వామిత్వ సర్వే చేయాలన్నారు. స్వామిత్వ సర్వే పై సంపూర్ణ అవగాహన కలిగి భూమి రికార్డులను తప్పులు లేకుండా పక్కాగా తయారు చేయాలన్నారు. తొలుత డిపిఓ జే అరుణ మాట్లాడుతూ స్వామిత్వ రెండవ దశలో 14 మండలాలలోని 171 గ్రామపంచాయతీలో గల 175 రెవెన్యూ గ్రామాల్లో స్వామిత్వ సర్వేచేపట్టడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు గ్రామ సర్వేయర్ల తో సర్వేయర్ల బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెండవ దశ స్వామిత్వ సర్వేలో ఒక లక్ష 24 వేల 162 ప్రాపర్టీ పార్సెల్ నెంబర్లు (పిపిఎన్) ఉన్నాయని అందులో ఇప్పటివరకు ఒక లక్ష పిపిఎన్ లు పూర్తి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జే అరుణ, ఆర్ డీ ఓ బిఎస్ హేల షారోన్, సర్వే భూ రికార్డుల ఏడి జోషిలా, డి ఎల్ పి ఓ సంపత్ కుమారి, డి ఎల్ డి ఓ రాజేష్, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల, గ్రామ సర్వేయర్లు, ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





## అంగలూరులో రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎంఎల్ఏ

## ప్రజల మంచి కోసం అందరం కలిసి పని చేద్దామన్న ఎమ్మెల్యే రాము

**గుడ్లవల్లేరు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ :**కుల మత వర్గాలకు అతీతంగా రాష్ట్రం లోని ప్రజలందరి సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోనీ కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు, చంద్రాల గ్రామాల్లో ఎమ్మెల్యే రాము బుధవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా అంగలూరు పిఎసిఎస్ త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని రామాలయ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొని, శ్రీ కోదండ రామస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అంగలూరు, చంద్రాలలో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమి విజయంలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. నేడు కమిటీల బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. కూటమి హయాంలోనే ప్రజలకు మంచి జరగడంతో పాటు రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి స్థానిక కూటమి నాయకత్వం చొరవ తీసుకోవాలని స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కూటమి శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ జొన్నలగడ్డ సహదేవుడు, సభ్యులు రేమల్లి రేషయ్య, పోలగాని వీర రామ్మోహన్ రావులు, రామాలయ కమిటీ చైర్మన్ టి. రాజబాబు, సభ్యులు బొప్పన వెంకట సత్య నాగభూషణం, కె. కోటేశ్వరరావు, కందుల ఏడుకొండలు, త్రిపురనేని మాలతి, లోయ వీర వెంకట వరలక్ష్మి, చప్పిడి వీరమ్మ, పలగాని మహాలక్ష్మిలకు ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలపగా కూటమి నాయకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అంజయ్య చౌదరి, ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి రవి, జంగం మోహనరావు, పోలవరపు వెంకటరావు, అబ్దుల్ సత్తార్, తోట మల్లి, కోడల రామరాజు, కాగిత నరేంద్ర, వెనిగళ్ళ నాగేశ్వరరావు, పెన్నేరు రమేష్ బాబు, బొర్రా నాగేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యసాయి, గరికపాటి రాంబాబు, పామర్తి అనిల్, గరికిపాటి వెంకటేశ్వరరావు, అడుసుమిల్లి దీపక్, పాగోలు అనిల్, కుప్పినేని పిక్చేస్వరరావు, పేర్ని జగన్, గరికపాటి బాలాజీ, తెన్నేరు శేఖర్, నవాబు, వీడే మోహన్, అట్లూరి స్వరూప్,శ్రీనివాసరావు, ఏసు పాదం, రామదేని వేణు,రవికాంత్, బుర్ర మధుసూదన్ రావు, మసిముక్కు వేణు, నిమ్మగడ్డ శశికళ, పరంధామయ్య, అరసమిల్లి రాము, కనపర్తి,తరుణ్, వల్లపనేని రాంబాబు, చలసాని శ్రీధర్, బుర్ర జై ప్రసాద్, అంగలూరు నాయకుల మేక శ్రీనుబాబు, బుర్ర ధన కోటేశ్వరరావు, త్రిపురనేని ప్రసాద్,లక్ష్మీ నరసింహ రాజు, అనగాని స్వామి, మెరుగుమాల బాలు, గుర్రుపతి నాని, పంది సుబ్రమణ్యం, బుర్ర శ్రీహరి, అనగాని నాగేంద్రబాబు, పోలగాని వాసు, బాబి, తిరుమల కొండ, బాబి, బాలాజీ, బండి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలోని ఆస్థాన మండపంలో భాద్రపద శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా జరిగాయి. దాదాపు 20 భక్తులు వ్రతాలలో పాల్గొనగా అర్చక స్వామి దీవి నరసింహమూర్తి ఆధ్వర్యంలో వ్రత క్రతువులు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు ఉచితంగా పూజా సామాగ్రిని అందజేశారు. అనంతరం వ్రత ప్రాముఖ్యతను కథల రూపంలో సోదాహరణంగా వివరించారు. చివరిగా ఆలయఅర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





## ఇఫ్కో నానో ఎరువులపై అవగాహన సదస్సు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నానో ఎరువుల వినియోగంపై ప్రతి రైతు అవగాహన పెంపొందించుకోవాలని ఇఫ్కో ఈ బజార్ సీఈవో మధులిక శుక్ల రైతులను కోరారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఇఫ్కో ఈ బజార్ మేనేజర్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన నానో ఎరువుల పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మధులిక శుక్ల మాట్లాడుతూ ఇఫ్కో నానో యూరియా ప్లస్, నానో డీఏపీ, జింక్ ,కాపరు ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ ప్రాంతాల్లో సాగు చసే వరి పంట, పప్పుధాన్యాల సాగుకు ఇఫ్కో నానో ఎరువులు బాగా ఉపయోగపడతాయి అన్నారు. ఈ సందర్భంగా స్ప్రే చేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఇఫ్కో ఎస్ ఎంఎం.రాజు, ఇఫ్కో కృష్ణా జిల్లా మేనేజర్ నంద కిషోర్ రెడ్డి, ఇఫ్కో ఆర్ఎంఎంఆర్ రాజు, కృష్ణాలో ఏడిఏ పద్మవతి, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాల శాస్త్రవేత్తలు రేవతి పాల్గొన్నారు.

# దివిసీమ స్ఫూర్తి ప్రదాత మండలి వెంకటకృష్ణారావు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ స్ఫూర్తి ప్రదాత మండలి వెంకటకృష్ణారావు అని పలువురు వక్తలు మండల సేవలను కొనియాడారు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. మండల వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం వంతెన సెంటరులో దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శత జయంతి ఉత్సవ కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ మాదివాడ రత్నారావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణ కుమారి, శోభిల ఏడుకొండలు, కూటమి నాయకులు బండే రాఘవ, షేక్ బా బా వలి, షేక్ మొగల్ మురాద్ బేగ్, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), కూరాకుల శివప్రసాద్, ముళ్లపూడి శ్రీను, మైలా హరిబాబు, రేపల్లె మాధవ, కంచర్ల ఆనంద్, పసి పాల్గొని మండలికి ఘన నివాళులు అర్పించారు.






## శాంసంగ్ నుంచి కొత్త బిస్పోక్ ఏఐ వాషర్ డ్రైయర్ శ్రేణి

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఆధునిక భారతీయ గృహాల కోసం రూపొందించిన తన కొత్త బిస్పోక్ ఏఐ వాష్డ్రైయర్ (12కేజీ వాష్, 7కేజీ డ్రై) శ్రేణిని ప్రారంభించినట్లు ప్రకటించింది. శాంసంగ్ కొత్త 12 కేజీ వాషర్ డ్రైయర్ కాంబో, నో-లోడ్ ట్రాన్స్ఫర్ సౌలభ్యాన్ని, అన్ని కాలాలకు అనువైన లాండ్రీని, ఇంటెలిజెంట్ ఫ్యాబ్రిక్ కేర్ను ఒకే ఇంటిగ్రేటెడ్ యూనిట్లో అందిస్తుంది. ఇది పెద్ద కుటుంబాలు, పట్టణ గృహాల కోసం నిర్మించబడిన ఒకస్థలాన్ని ఆదా చేసే ఉపకరణం. శాంసంగ్ యొక్క బిస్పోక్ ఏఐ వాషర్ డ్రైయర్లశ్రేణి ఈ మారుతున్న ప్రాధాన్యతలను తీర్చడానికి రూపొందించబడింది. ఇది నో-లోడ్ ట్రాన్స్ఫర్ ప్రయోజనాన్ని, ఏడాది పొడవునా అనుకూలమైన ఉతకడం, ఆరబెట్టడాన్ని అందిస్తుంది. వినియోగదారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే విలువల ద్వారా నడపబడుతుంది.

## యూరియా కోసం రైతులు ఇక్కట్లు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో యూరియా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వెంకటాపురం సొసైటీలో ఈరోజు ఏరియా రావడంతో రైతులు భారీగా సొసైటీ దగ్గరికి చేరుకోవడం జరిగింది. ఒక రైతుకి ఒక కట్ట యూరియా అని ఆంక్షలు విధించడంతో ఆందోళనకు దిగిన రైతులు. ఈ క్రమంలో మోపిదేవి ఎస్సై సత్యనారాయణ తన సిబ్బందితో సొసైటీ దగ్గరికి వచ్చి ఆందోళన జరగకుండా చూస్తున్నారు. రైతులు ఎంతమందికి ఇస్తారు తెలియక ఆందో ళన చెందుతున్నారు, ఒక కట్టయూరియాతో సరిపెట్టుకుని వెళ్ళిపోయిన రైతులు. అసలు ఒక కట్ట కూడా దొరకని రైతులు ఇంకా ఆందోళనలోనే ఉన్నారు.

## దోమల నిర్మూలనకు డ్రోన్ తో ఎమెల్ ఆయిల్ స్ప్రే



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం తన పర్యటనలో భాగంగా వాంబే కాలనీ, రైల్వే ల్యాండ్ లో నిల్వ ఉన్న వర్షపు నీటిని చూసి వెంటనే డ్రోన్ తో స్ప్రే చేయాలని ఆదేశించారు. ఆదేశాలను అనుసరిస్తూ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు ఆధ్వర్యంలో, బయాలజీస్ కామేశ్వరరావు వారి బృందాన్ని తో బాంబే కాలనీలోని రైల్వే ల్యాండ్ లో ఉన్న వర్షపు నీటిలో నిల్వలలో దోమలను నియంత్రించేందుకు డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ ని స్ప్రే చేశారు.

## మోదుమూడిలో రైతులకు యూరియా సరఫరా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదుమూడిలో రైతులకు యూరియా సరఫరా చేశారు. బుధవారం రైతు సేవా కేంద్రం వద్ద ఇరవై టన్నులు యూరియాను క్రమపద్ధతిలో విక్రయించారు. అవనిగడ్డ పీఏసీఎస్ చైర్మన్ మాదివాడ రత్నారావు (రత్తయ్య), జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, జనసేన మండల నాయకులు బచ్చు శ్రీహరి, గ్రామ అధ్యక్షులు బచ్చు వెంకట నారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగబాబు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగుతోంది...

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ-**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో 1,443మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ అందుబాటులో ఉంది. సెప్టెంబర్ 1వ తేదీన జి ఎస్ ఎఫ్ సి వారి ద్వారా 243 మెట్రిక్ పన్నుల యూరియా, 2న సిఐఎల్ వారి నుండి 1,200 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. రాబోయే 10 రోజుల్లో మరో 4,000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుంది. రైతులకు ఎలాంటి అంతరాయము కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా అందుబాటులో ఉంది.అధిక ధరలకు యూరియా అమ్మితే సమీపంలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలి. ఎరువుల చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.జిల్లా కేంద్రంలో 08672 252572 నంబర్తో ఒక కంట్రోల్ విభాగం ఏర్పాటు చేశాం. రైతులు ఎవరైనా సరే యూరియా సరఫరాలో ఇబ్బందులు ఉంటే ఈ నెంబరులో సంప్రదించాలి. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా, సమయానుకూలంగా అందుతున్న యూరియాను సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ తెలిపారు.

### యూరియా ఎరువుపై రైతులు ఆందోళన చెందవద్దు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎరువులు అధిక ధరలకు అమ్మితే వెంటనే సమీపంలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలి. ఎరువుల చట్టం ప్రకారం, ఎరువులు అధిక ధరలుకు విక్రయిస్తే, కఠిన చర్యలు తీసుకోబడతాయి.1వ తేదీన నుండి 243మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగినది. 2వ తేదీన 1200 మెట్రీక్ టన్నుల యూరియా రావడం జరిగినది. రాబోయే 10 రోజులలో కూడా 4000మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరుగుతుంది. కావున యూరియా సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా రైతులకు అందుబాటులో ఉంచుతాము, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్. పద్మావతి తెలియజేస్తున్నారు.

## డిమార్ట్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి మార్కెట్ ఫీజు చెల్లించాలి....మార్కెట్ కమిటీ చైర్మన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరంలోని డిమార్ట్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి మార్కెట్ ఫీజు చెల్లించాలని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ శ్రీ కుంచే వెంకట గురునాథ్ దుర్గా ప్రసాద్ (నాని బాబు ) డి మార్ట్ యాజమాన్యాన్ని కోరారు. బుధవారం ఆయన నగరంలోని డి మార్ట్ ను పరిశీలించి డిమార్ట్ యాజమాన్యంతో మాట్లాడారు.మార్కెట్ కమిటీ గన్నవరం నకు మార్కెట్ ఫీజు ఏ విధంగా చెల్లిస్తున్నారో అదేవిధంగా మచిలీపట్నం మార్కెట్ కమిటీ వారికి కూడా మార్కెట్ ఫీజు చెల్లించవలసిందిగా చైర్మన్ యాజమాన్యాన్ని కోరారు. దీంతో స్థానిక డి మార్ట్ యాజమాన్యం వారు సానుకూలంగా స్పందించి వారి పై స్థాయి యాజమాన్యంకు తెలియజేస్తామని చెప్పారు. ఈ పర్యటనలో చైర్మన్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి వి భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పమిడిముక్కల శ్రీపార్వతీశ్వర స్వామి దేవాలయ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పమిడిముక్కల లోని శ్రీ పార్వతీశ్వర స్వామి దేవాలయం నూతన ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బుధవారం దేవాలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. పామర్రు నియోజవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచనల మేరకు నియమితులైన నూతన పాలకవర్గ సభ్యులతో ఆలయ కార్య నిర్వహణ అధికారి సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ నూతన పాలకవర్గ కమిటీ సభ్యులుగా యలవర్తి రాఘవేంద్ర వరప్రసాద్, కోగంటి శ్రీహరి, కాటూరి విజయలక్ష్మి, ఆముదాలపల్లి ధనలక్ష్మి, చలమచర్ల నాగమణి, పసుమర్తి అంజలి, వెణుతురుమిల్లి హైమావతి, బోలం వెంకట నాగజ్యోతిలతోపాటు ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆలయ అర్చకులు లంక వంశీ శర్మ నియమితులయ్యారు.

## వ్యవసాయ భూముల రీ సర్వే ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వ్యవసాయ భూముల రీ సర్వే కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పెనమలూరు నియోజకవర్గం లోని ఉయ్యూరు మండలం బోళ్లపాడు గ్రామ సచివాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో జరిగిన వ్యవసాయ భూముల రీ సర్వే కార్యక్రమ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అందుకు సంబంధించిన రీ సర్వే రికార్డులు, ఎల్పిఎం రికార్డులు, రైతుల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో వాస్తవంగా ఏ విధంగా ఉందో గమనించి సరిహద్దులు సరిగా గుర్తించి, హెచ్చుతగ్గులు ఉంటే సరిచేయాలన్నారు.ఎక్కడైనా రైతుల అభ్యంతరాలు ఉంటే ఎలా పరిష్కరించారో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రీ సర్వే కార్యక్రమం చివరి దశలో ఉందని మండల తహసిల్దార్ సురేష్ కుమార్ జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తుమ్మూరు సురేష్ రెడ్డి తండ్రి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ వంగ శివార్జున రెడ్డి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ తమ గ్రామంలో రహదారి సరిగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, పిల్లలు కళాశాలకు వెళ్లడానికి బస్సులు మొరాయిస్తున్నాయన్నారు.

అంతేకాకుండా తమ గ్రామానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్కు వారు విజ్ఞప్తి చేశారు.

దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ 30 లక్షల రూపాయలు రహదారి నిర్మాణానికి మంజూరు అయిందని, త్వరగా రహదారి నిర్మాణ పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. స్మశాన వాటికకు ప్రభుత్వ స్థలం లేనందున ఎవరైనా గ్రామస్తులు వారి సొంత స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చిన పక్షంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి వారికి నష్టపరిహారం చెల్లించి అవసరమైన భూమిని స్మశాన వాటికకు కేటాయిస్తామని చెప్పారు. దీంతో ఆ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపి జిల్లా కలెక్టర్ తో ఒక గ్రూప్ ఫోటో దిగారు.ఈ పర్యటనలో ఉయ్యూరు ఆర్డిఓ బి.ఎస్.హేలా షారోన్, తహసిల్దార్ సురేష్ కుమార్, సచివాలయం వీఆర్వో రవి, సర్వేయర్ హరీష్, సంక్షేమ కార్యదర్శి విజయ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, తండ్రి, గురువు నిత్యం పూజ్యనీయులు

### గురి, లక్ష్యం, దిశ, మార్గం, చూపే వాడే గురువు....

### కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కూన రాంజీ.

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు దిశా నిర్దేశకులు మార్గదర్శకులు అని కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కూన రాంజీ అన్నారు. స్థానిక స్టార్ కాలేజీలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు నిత్యం పూజ్యనీయులన్నారు.గురి, లక్ష్యం, దిశ, మార్గం, చూపే వాడే గురువు అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. స్టార్ కాలేజీలో గురుపూజోత్సవాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని రాంజీ అన్నారు.టీచర్స్ డే సందర్భంగా నగరం లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థఉత్తమ ఉపాధ్యాయులకి సన్మానం నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు.నగరంలో తమ విశిష్ట సేవలతో విద్యారంగాన్ని అలంకరించిన దిగ్గజ ఉపాధ్యాయులకు మానవత సంస్థ తరపున ఘన సన్మానం చేయడం అభినందనీయమన్నారు.సన్మాన గ్రహీతలుగా పి.సాంబశివరావు, రెండు చింతల వెంకటరమణ, డాక్టర్ పి కిరణ్ కుమార్, బి రామకృష్ణ, వేమూరి వాణి, శివలెంక ఉషా కిరణ్, ఐవీవి ఎన్ కుమార్ బాబు,పి ఆర్ ఎస్ ఎం ఉమాకాంత్,ఎన్వి కృష్ణారావు వి.సత్యనారాయణమూర్తి ఎంపికై అతిధులచే ఘన సన్మానం పొందారు.ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ అతిథులుగాక్రిష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కూన రాంజీడిఇఓ పి.వి.జె. రామరావు, జి. కిషోర్ కుమార్ స్టార్ విద్యా సంస్థల ఫౌండర్, మెంటర్ శ్రీరామ్, స్టార్ డైరెక్టర్ అయ్యప్ప స్వామి, సీనియర్ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ,కృష్ణా జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, సన్మాన పత్రాలను అందించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 సందర్భంగాస్టార్ కాలేజీ, స్టార్ పవిత్ర కాలేజీ, సన్ స్టార్ స్కూల్ విద్యార్థులుహెచ్ హెచ్ ఓ ఫండ్ సేకరిస్తూ సేవా సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వస్తున్నారన్నారు. ఈ సంవత్సరం విద్యార్థులు



ఎంతో అభినందనీయంగా 2 లక్షల నిధులు సేకరిం చినట్లు తెలిపారు.ఈ నిధిని మానవతా దృక్పథంతో స్వచ్ఛంద సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు 25,000/బి రూపాయలు చొప్పున అందజేయడం జరిగింది. **ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మైత్రి ఫౌండేషన్, హ్యూమానిటీ ఫౌండేషన్, హెల్పింగ్ స్పాట్ ఆర్గనైజేషన్, స్టార్ హెల్పింగ్ హబ్, అన్నపూర్ణ వృద్ధాశ్రమం, జాతీయ వికలాంగుల సంస్థలకు విశిష్ట అతిథుల చేతుల మీదుగా చెక్కుల పంపిణీ...** కృష్ణా యూనివర్సిటీవైస్ ఛాన్సర్ కూన రాంజి, డీఈవో పి వి జె రామారావు, బందరు డివిజన్ డివైఈవో చంద్ర శేఖర్ సింగ్,సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, టిడిపి నాయకులు కార్పొరేటర్ చిత్త జల్లు నాగరాము,స్టార్ విద్యా సంస్థల మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్అయ్యప్ప స్వామిస్టార్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎమ్.ఎల్.ఆదిత్యచేతుల మీదుగా చెక్కులను సంబంధిత సంస్థలకు అందజేశారు.

**సేవలో ముందున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుకరణ:** అత్యధికంగా ఫండ్ సేకరించిన విద్యార్థులుముఖ్య అతిథులచే సర్వీస్ సర్టిఫికెట్స్ లను అందుకున్నారువిద్యార్థులు తమ విద్యార్థి దశలోనే పేదవారి కోసం నిధులు సేకరించి, స్వచ్ఛంద సంస్థలకి అందించడం అనేది సామాజిక బాధ్యతకు ప్రతీక అనివీరి సేవా కార్యక్రమాలు గొప్ప మనసును చాటిచెప్పుతాయని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్న వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం మానవత్వానికి ప్రతీకగా నిలిచింది.

## యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులకు కొంతమేరకు ఉపశమనం





**పామర్రు మేజర్ న్యూస్ :** యూరియా కొరతతో ఇబ్బందులకు గురవుతున్న రైతాంగానికి బుధవారం పామర్రు లో కొంతమేరకు ఉపశమనం లభించింది. పామర్రు లోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రంనకు బుధవారం 24 టన్నుల యూరియా రాగా రైతులు భారీ సంఖ్యలో యూరియా కోసం రావడంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సహకారంతో సర్దుబాటు చేసి క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా యూరియా పంపిణీ జరిగింది. వ్యవసాయ శాఖ స్థానిక సహాయ సంచాలకురాలు బి.స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వచ్చిన రైతులందరికీ యూరియాను అందేలా చర్యలు తీసుకున్నారు. వచ్చిన ప్రతి రైతుకు ఒక బస్తా వంతున యూరియాను అందించారు. అయితే రైతులు ఎక్కువ పొలం ఉన్న వారికి ఒక బస్తా ఇస్తే ఏ విధంగా సరిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రెండు మూడు రోజులలో మండలంలో గల ఎనిమిది పిఏసిఎస్ లకు యూరియా వస్తుందని వ్యవసాయ అధికారులు చెప్పడంతో రైతులు సరైనంటూ ఆశతో వెనుతిరిగారు. పామర్రు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ సిబ్బందితో కలిసి యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా చూశారు.

# వర్షాకాలం దృశ్య దోమల నిర్మూలనకు విస్తృతమైన చర్యలు చేపట్టండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** వర్షాకాలం దృశ్య దోమల నిర్మూలనకు విస్తృతంగా చర్యలు చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.యం. అన్నారు. బుధవారం ఉదయం అజిత్ సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, ఇన్నర్ రింగ్ రోడ్, నూజివీడు రోడ్, వాంబే కాలనీ, భగత్ సింగ రోడ్డు ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని, ఖాళీ స్థలాలలో నీటి నిల్వలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఖాళీ స్థలాల్లో నీరు ఎక్కువైనప్పుడు దోమలు రాకుండా యాంటీ లార్వే ఆపరేషన్లు తీసుకోవటమే కాకుండా, ఆ నీరు పోయేటందుకు గాడి కొట్టి నీరును సహజమైన పద్ధతిలో బయటికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని. వర్షాకాలం దృశ్యం ప్రజలకు దోమల వల్ల అనారోగ్య సమస్యలు వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు, కాలువలో పూడికపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసేయటం, పారిశుద్ధ్య కార్మికులు చేరుకోలేని ప్రదేశాలలో డ్రోన్ ద్వారా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేయటం వంటి చర్యలు తీసుకొని, ప్రజలకు దోమల వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. భగత్ సింగ్ రోడ్ లో పారిశుద్ధ్య కార్మికుడితో మాట్లాడి, ఖాళీ స్థలాలలో వ్యర్థాలు ఎవరైనా పారేస్తున్నారా, వాటికి గల కారణాలేంటి, ప్రతిరోజు వ్యర్థాలను సేకరిస్తున్నారా, అని అడిగారు. ప్రతిరోజు వ్యర్థాలు సేకరిస్తున్నప్పటికీ కొన్ని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, వాటికి గల కారణం వీరు వ్యర్థాలు సేకరించేందుకు వస్తున్న సమయానికి వారు లేకపోవడం అని తెలిపారు. ఇటువంటి సమస్యలకు ఒక శాశ్వత పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ని పరిశీలించారు. సమయపాలన, పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా, వసతుల కల్పన అన్ని సక్రమంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి అన్నా క్యాంటీన్ ను పరిశీలించి ఎటువంటి మరమ్మతులు లేకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పర్యావరణ పరిరక్షణలో విజయవాడ భేష్

**విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో విజయవాడ భేష్ అని, విజయవాడ నగరం సుందరంగా, పరిశుభ్రంగా ఉందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ, యూనిడో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రామలింగేశ్వర నగర్ 20 ఎంఎల్డి సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పునరుద్ధరీకరణ, బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టును పురోగతిపై జిఇఎఫ్, యుఎన్ఐడిఓ పరిశీలకుల బృందం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యంను బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమిషనర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు గదిలో కలిసి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర జెఫ్, యునిడో నుంచి వచ్చిన అంతర్జాతీయ, జాతీయ పరిశీలకులు, వారి బృందానికి ఈ ప్రాజెక్టు ద్వారా నగరంలోని కాలుష్యం తగ్గించేందుకు 14.93 కోట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, విజయవాడ నగర భౌగోళిక స్థితిగతులను, వారు ఆ నిధులతో, విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ?4.93 కోట్ల రూపాయలతో చేపట్టిన ఎస్ టి పి, బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ పరిస్థితులను వివరించారు. రామలింగేశ్వర నగర్ లో 20 ఎంఎల్డి, ఎస్టిపి పునరుద్ధరి కరించడమే కాకుండా, అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దుర్వాసనను నియంత్రించేందుకు ఓడర్ కంట్రోల్ యూనిట్ ను ఏర్పాటు చేశారని, వాడుక నీటిని శుద్ధిచేసి, వాటిని ఉద్యానవనాల్లో, ఫుట్పాత్లు పరిశుభ్రపరచటంలో వాడుతున్నామని తద్వారా కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నామని అన్నారు. విజయవాడ నగరాని కాలుష్య రహితంగా మార్చడం కోసం మరింత నిధులు అవసరమని, వారి ఆర్థిక సహాయంతో కేవలం వాడుక నీరు శుద్ధి చేయడమే కాకుండా, ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షపు నీటి కాలువల డ్రైన్లు వంటివి నిర్మించేందుకు వారి సహాయ సహకారం అవసరమని తెలిపారు. వారి పరిశీలనలో విజయవాడ నగరపాలక సంస్థ



వారు కాలుష్యం తగ్గించడానికి తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు, చర్యలు, ఇతర నగరాలకు ఆదర్శనీయంగా ఉన్నాయని, యూనిడో, జెఫ్ సహకారం కచ్చితంగా ఉంటుందని తెలిపారు. సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ఇన్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా భారతదేశంలో ఐదు పైలట్ నగరాలను ఎంపిక చేశారని, విజయవాడ తో పాటు గుంటూరు, మైసూర్, భోపాల్, జైపూర్ నగరాల్లో ఈ ప్రాజెక్టుని అమలు చేసారని, ప్రాజెక్ట్ ముగింపు కార్యక్రమం విజయవాడలో నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ అంతర్జాతీయ పరిశీలకుడు రోనాల్డ్ వంగ్, జాతీయ పరిశీలకుడు డాక్టర్ శ్రీనివాస్ ష్రాఫ్, యూనిడో సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ నందపాల్ సింగ్, యూనిడో నేషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దీపిక శ్రీపాద, విజయవాడ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, కే వెంకటేశ్వరరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ పాల్గొన్నారు.

## గంజాయి కలిగివున్న ఇద్దరు అరెస్ట్

**కంచికచర్ల సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్** విశ్వసనీయ సమాచారం ప్రకారం కంచికచర్ల జుజ్జూర్ రోడ్ లోని జగనన్న కాలనీ సమీపంలో గల కాళీ ప్రదేశంలో గంజాయి కలిగివున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు. వారు కంచికచర్లకు చెందిన మంగి శెట్టి రాజేష్ నందిగామ బీసీ కాలనీకి చెందిన సంఘం ఆకాష్ అనువారిని అన్నారు. వారిద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1.3కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని దర్యాప్తు చేయగా దర్యాప్తులో వీరికి రాజమండ్రి కి చెందిన నిరంజన్ రాజు అనే వ్యక్తి గంజాయి అమ్మినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా గణనాధులకు నిమజ్జనోత్సవం



**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలంలో బుధవారం గణేష్ నిమజ్జోత్సవాలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో అంకమ్మ తల్లి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన గణనాథులు, మిట్టగూడెంలో ఏర్పాటుచేసిన గణనాధులకు నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథునీ ఉంచి మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతొ యువకుల ఆనందోత్సాహాల నడుమ పూలతో స్వాగతం పలుకుతూ గణనాథుడి నిమజ్జోత్సవం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రెడ్డిగూడెంలోని అంకమ్మ తల్లి దేవస్థానం వద్ద గణనాథుని లడ్డు పాట. రూ.71 500 లకు మల్లెల రవితేజ, వేలంపాట ద్వారా సొంతం చేసుకున్నారు. కమిటీ నిర్వాహకులు అతనికి శాలువాతో సన్మానించి 17 కేజీల లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. గ్రామోత్సవం నిర్వహించి సమీపంలో ఉన్న చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు చేసుకోండి.. రాయితీలు పొందండి

**ఏవో సజ్జ జెన్ని**



**పెడన,మేజర్ న్యూస్:** ప్రతి రైతు తమ పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని అలా చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి రావలసిన సబ్సిడీలు రాయితీలు బీమాలు లబ్ది పొందచ్చని వ్యవసాయ శాఖ అధికారి సజ్జ జెన్ని తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండలంలో గల ఈ పంట సిజనకు గాను నమోదు కార్యక్రమం శరవేగంగా జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రధాన మురికి కాలువలలో పూడికలు తీయండి




**బంటుమిల్లి మేజర్ న్యూస్:** విజయవాడలో బుధవారం జరిగిన నీటి సంఘాల సమావేశంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు బంటుమిల్లి మండలంలో తుమ్మిడి, అర్తమూరు గ్రామాల్లో ప్రధాన మురికి కాలవలలో పూడిక,గుర్రపు డెక్కను తొలగించాలని జిల్లా అధికారులు ఎస్.ఈ, ఈ.ఈ. లకు బంటుమిల్లి డి.సి.చైర్మన్ బొర్రా కాశీ, ఏఎంసి వైస్ చైర్మన్ భూపతి రమేష్, నీటి సంఘం అధ్యక్షులు కంఠమనేని మురళి, కాగిత రవి తదితరులు వినతి పత్రం అందజేశారు. సకాలంలో ప్రధాన మురికి కాలువలలో మట్టి పూడికలను తొలగించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## ఏపీ ఐడీసీ డైరెక్టర్ ను సత్కరించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం జి కొండూరు గ్రామం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నూతనంగా నియమితులైన విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శినిని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఘనంగా సత్కరించారు. .మైలవరంలో 'స్త్రీ శక్తి' విజయోత్సవ సభలో ఆమెకు శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ ఉన్నత లక్ష్యాల మేరకు కృషి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆమెకు సూచించారు. ఆమె మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి ప్రధాన కారుకులైన శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు వారికి ఎప్పుడు రుణపడి ఉంటాను అని ఆమె తెలిపారు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు 6 విగ్రహాలకు విరాళాలు అందజేసిన లంక లితీష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం లోని వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పలు విగ్రహాలను ఏర్పాటు చేయగా ఒకేరోజు ఆరు వినాయకుని విగ్రహాల మండపాల వద్ద జరుగు పూజా కార్యక్రమాల్లో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొన్నారుఈ సందర్భంగా శివాజీ వీధి, దేవుని చెరువులోని 6వ రోడ్డు, 7వ రోడ్డు లోని విగ్రహాల మండపాలు మొత్తంగా ఆరు విగ్రహాల మండపాలను సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొని, ఆ వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ, మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ప్రతి విగ్రహ కమిటీకి 5000/- రూపాయల చొప్పున అందజేశారుఈ కార్యక్రమంలో తెలుగు యువత, భక్తులు, విగ్రహ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు మేజర్ న్యూస్ :** పేదలను ఆరోగ్యపరంగా ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రతి ఒక్కరికి ఆర్థిక సహకారం అందిస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు లోని పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పామర్రు చెందిన బోగిన శ్రీనుకు మంజూరైన 72,820 రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సహాయం చేయించుకోలేకుండా ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండండి



**పామర్రు మేజర్ న్యూస్ :** నేటి యువత దురలవాట్లకు లోను కాకుండా ఉండాలని పామర్రు ఎస్ఐ క విజ్ఞప్తి చేశారు. పామర్రు మండలం నిమ్మకూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అలాగే పోక్సో చట్టం పై అవగాహనను కల్పించారు. సైబర్ నేరాలు జరిగే విధానం, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం గూర్చి వివరించారు. వాహనం నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా యువత వాహనాలు నడపరాదని నడిపితే జరిగే అనర్థాలను గూర్చి ఆయన విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## వీరంకిలాకు లో రైతులకు యూరియా పంపిణి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం వీరంకిలాకు గ్రోమోర్ సేవా కేంద్రంలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి తెలిపారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రోమోర్ సేవా కేంద్రానికి 19.80 మెట్రిక్ టన్నుల యూరియా రాగా దాన్ని ఎటువంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖతోపాటు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సహకారంతో పొలం విస్తీర్ణం ఆధారంగా ఆధార్ కార్డు అనుసంధానిస్తూ ప్రతి రైతుకు యూరియాను అందించామని గణేష్ రెడ్డి తెలిపారు. త్వరలో మండలంలోని పిఎసిఎస్ లు అన్నింటికీ యూరియా రానుందని, దీంతో రైతాంగానికి యూరియా కొరత పూర్తిస్థాయిలో తీరుతుందని ఆయన తెలిపారు.

## తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం 30 లక్షలు



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి గ్రామంలో తిరునగరి కొండపై వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీలను బుధవారం ఉదయం 10 గంటలకు దేవదాయ శాఖ ఎన్.టి.ఆర్ జిల్లా అధికారి, నందిగామ డివిజన్ తనిఖీదారు పరిటాల సేవా సమితి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు సిబ్బంది సమక్షంలో తెరిచి లెక్కించగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీల ద్వారా రూ.30,51,039లు, శివాలయం హుండీ ద్వారా రూ.46,912/-, అన్న దానం హుండీ ద్వార రూ.1,28,996/- రూపాయలు ఆదాయం చేకూరు యున్నది వెండి బంగారు ఆభరణాలు ఏమియు వచ్చి ఉండలేదు అని ఆల య సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ తెలిపినారు.

# బంగారు కుటుంబాలలో ఆనంద హేళ

### ముప్పాళ్ల వేదికగా పీ4 కార్యాచరణలో అద్భుత ఫలితాలు : జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ





**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ప్రతిరూపమైన పీ4 మార్గదర్శి–బంగారు కుటుంబం కార్యరూపం దాల్చగా నేడు ముప్పాళ్లలో మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలకు అందుతున్న సహాయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకంగా పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి – బంగారు కుటుంబాలతో లబ్ధి పొందుతున్న కొండ్రు వెంకటరావమ్మ, కోట వెంకటరత్నం ఇళ్ళకు బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఆర్‌డీవో కె.బాలకృష్ణతో కలిసి వెళ్ళి వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించి, వారి స్థితిగతులు, ఆదాయ పెరుగుదలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా పీ4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామి మేరకు కొండ్రు వెంకటరావమ్మ బంగారు కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలం, ఇంటి మంజూరు, ఆటో, కుట్టు మిషన్, కోట వెంకటరత్నం బంగారు కుటుంబానికి ఆటో ఇప్పించడంతో పాటు పిల్లలను ఉన్నత చదువులు చదివించి పేదరికం నుంచి బయటపడే వరకు మార్గదర్శులు తోడుండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

పీ4 కార్యక్రమం మహాయజ్ఞం వంటిదని, దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఎంతో ముందుచూపు కలిగిన ముఖ్యమంత్రి పీ4 విధానాన్ని ప్రవేశపెట్టి బంగారు కుటుంబాలను ఎంపిక చేసి, మార్గదర్శుల సాయంతో ఆ కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని, పేదరికం నుంచి బయటపడాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పీ4 కార్యక్రమం కార్యరూపం దాల్చడం, జిల్లా అధికారిగా నాకు గర్వకారణంగా ఉందన్నారు. జిల్లాలో 96 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వీటికి మార్గదర్శులను తోడు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మార్గదర్శుల స్ఫూర్తితో ముందడుగు వేసేందుకు మరింత మంది మార్గదర్శులు ముందుకు రావాలన్నారు. బంగారు కుటుంబాలకు, సహాయాన్ని స్వయంగా వారే అందించి, వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషిచేయడం ద్వారా రాబోయే తరంలో వారి కుటుంబ సభ్యులకు ఒక మంచి కార్యక్రమాన్ని అందించామనే సంతృప్తి మార్గదర్శులకు మిగుల్చుతుందనే దాంట్లో ఎలాంటి సందేహం లేదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పర్యటనలో ఎంపిడివో పద్మజ్యోతి, తహాశీల్దార్ రామకోటేశ్వరావు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో కలెక్టర్ లక్ష్మీశ విస్తృత తనిఖీలు





### ఎరువులు, పురుగు మందుల దుకాణం తనిఖీ

### ఎరువుల ప్రతి లెక్కా పక్కాగా ఉండాలని స్పష్టీకరణ

### కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నందిగామ డివిజన్‌లో పర్యటించి విస్తృత తనిఖీలు చేపట్టారు. నందిగామ పట్టణంలో బుధవారం గ్రోమోర్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ప్రతి లెక్కా చాలా పక్కాగా ఉండాలని.. ఎక్కడ ఎలాంటి ఫిర్యాధులు రానీయరాదన్నారు. ఎరువులు సరఫరాపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు ప్రతి షాపు వద్ద 91549 70454 నంబరును డిస్ప్లే బోర్డులో ప్రదర్శించాలన్నారు.

ఎరువుల వివరాలు వాటి ధరలు, ఇప్పటి వరకు జరిగిన అమ్మకాల వివరాలను నోటీస్ బోర్డు నందు తప్పని సరిగా పొందుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మడం, ఇతర ప్రయోజనాలకు మళ్ళించడం వంటి వాటివి తారసపడితే వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# ఉద్యాన పంటలతో రైతుల ఇంట సిరులు





## అన్నదాతల జీవన ప్రమాణాల మెరుగు

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా/నందిగామ, మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉచితంగా పండ్ల, పూల మొక్కల సాగును చేపట్టవచ్చని, ఉద్యాన పంటలతో రైతులకు సుస్థిర ఆదాయాలు లభిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామ రైతు నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం కింద ఎకరా విస్తీర్ణంలో వేసిన తైవాన్ జామ తోటను కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి సందర్శించారు. మొత్తం 444 మొక్కలు వేయ గా.. పథకం కింద మొదటి ఏడాది రూ. 1,26,110, రెండో ఏడాది రూ. 60,707, మూడో ఏడాది రూ. 64,407 మొత్తం రూ. 2.51 లక్షల సాయం అందు తుంది. గుంతలు తవ్వేందుకు మార్కింగ్ చేసింది మొదలు.. మొక్కల కొనుగోలుకు, రవాణాకు, నాటడానికి, సంరక్షణకు ఇలా వివిధ పనులకు ఆర్థిక సహాయం అందుతుంది. ఉపాధి పథకం ద్వారా ఈ పంట వేసినందుకు చాలా ఆనందంగా ఉందని.. రెండో ఏడాది నుంచి ఆదాయం రావడం మొదలవుతుందని, ఏడాదికి రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల క్షేమం, సంక్షేమానికి ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. స్వర్ణాంధ్ర సాధనకు వ్యవసాయ, అనుబంధ రంగాల జీవీఏలో ప్రగతి కీలకమని, ఈ నేపథ్యంలో ఉద్యాన పంటలతో పాటు పశు పోషణను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా దాదాపు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా సలహాలు సూచనలు అందించడంతో పాటు అన్ని విధాలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. అగ్రీ టెక్‌పైనా అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 6న రూరల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో జాబ్ మేళా



**పామర్రు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల 6వ తేదీ శనివారం ఉదయం 09:00 గంటలకు పామర్రు మండలం కురుమద్దాలిలోని రూరల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జోయాలుక్కాస్ జ్యూవెలరీ, బంధన్ బ్యాంక్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ రామసాయి ఆఫీస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పిన్టెక్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, పేటీఎం, నవత రోడ్ ట్రాన్స్ పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, బి.ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, సెప్టెంబర్ 06న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration?pageRlearner లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫారమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ కార్డు, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 80743 70846, 63006 18985 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# రాబోయే అసెంబ్లీ సమావేశాలలో బీసీ రక్షణ చట్టం బిల్లు ప్రవేశపెట్టాలి



**విజయవాడ మేజర్ న్యూస్:** ఈ నెలలో జరిగే ఏపీ శాసనసభ అసెంబ్లీ సమావేశాలలో టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు బీసీ రక్షణ చట్టం ప్రవేశపెట్టి ఆమోదించాలనీ అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ ఏపీ రాష్ట్ర ఓబీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఉన్నవ సుబ్బారావు, బాపట్ల జిల్లా నేత సజ్జ దుర్గ ప్రసాద్ తదితరులతో కలిసి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నుండి బీసీ లకు మినహాయింపు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఒక విధాన నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత, కుల దూషణల పేరుతో బీసీ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వీటిని నిరోదించేందుకు, బీసీ లపై రోజు రోజుకూ పెరుగుతున్న దాడులు, సాంఘిక బహిష్కరణ లు అరికట్టేందుకు బీసీ సామాజిక చట్టం రూప కల్పన చేసి అమలు చేయాలని వరప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. అలాగే బీసీ లు ఎస్సీ ఎస్టీ ల లపై గానీ, ఎస్సీ ఎస్టీ లు బీసీ లపై గానీ ఉద్దేశ పూర్వకంగా, వివక్ష తో సామూహాలు గా దాడులకు పాల్పడేతే సాంఘిక బహిష్కరణ లకు పాల్పడితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, అత్యాచార నిరోధక చట్టం అమలు చేసేలా బీసీ సామాజిక రక్షణ చట్టం ను రూపొందించాలనీ వరప్రసాద్ యాదవ్ ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీసీ,పేద సన్న చిన్నకారు రైతాంగానికి యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వరప్రసాద్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాథమికంగా తీసుకున్న చర్యలు అభినందనీయ మన్నారు. అయితే కేంద్రం పై ఒత్తిడి తెచ్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బిసి లకు బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేయాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ బీసీ యువతకు ఉపాధి కల్పించే విధంగా ఎన్ బీసీ ఎఫ్ డి సి పథకం ద్వారా రూ 3 లక్షల నుండి 50 లక్షలు వరుకు 50% సబ్సిడీ తో రుణాలు మంజూరు చేయాలని వరప్రసాద్ యాదవ్ ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. మిగిలిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ల నియామకాల్లో బీసీ లకు 75% పదవులు కేటాయించి గత కేటాయింపుల లో జరిగిన అన్యాయం ను సరిదిద్దాలని సీఎం కు సూచించారు. సీఎం కార్యాయలంలో ఒక ఉన్నతాధికారి సీఎం చంద్రబాబు నాయుడు కు తప్పుడు సమాచారం ఇచ్చి మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవులలో బీసీ, ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం చేశారని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నవ సుబ్బారావు అన్నారు.

**ఓబీసీ సంక్షేమ సంఘం నియామకాలు..** అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నవ సుబ్బారావు,సాయి భాస్కర్ తీవరి, రాష్ట్ర కార్యదర్శి పేరయ్య, బాపట్ల జిల్లా ఓబీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గా సజ్జా సురేష్ దుర్గ ప్రసాద్ ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కొణిదే మోహన గోపీకృష్ణ లను నియమిస్తూ వరప్రసాద్ యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు.



## విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రత్యేక పూజలు

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన పందిరి వద్ద స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారా జత పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## జన్మదినం రోజున పేదలకు అన్నదానం చేసిన పడమట సునీత



**పెడన మేజర్ న్యూస్:** దానలోకల్లా గొప్పది అన్నదాన కార్యక్రమం అటువంటి కార్యక్రమాన్ని తన జన్మదిన రోజున పదిమంది పేదలకు ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పడమట సునీత కు సుఖీభవ ఫౌండేషన్ చైర్మన్ అద్దంకి నాగ శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సునీత జన్మదిన సందర్భంగా మండల పరిధిలోగల బల్లిపర్రు గ్రామంలో గల నిరుపేదలకు సుమారు 50 మందికి ఉచిత ఆహార పట్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖీభవ చైర్మన్ నాగ శంకర్ మాట్లాడుతూ పడమట సాగర్ సతీమణి పడమట సునీత జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలనే కార్యక్రమాన్ని సంకల్పించడంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి తమ ఫౌండేషన్ ని సంప్రదించారని దీంతో మండల పరిధి బల్లిపర్రు గ్రామంలో గల ఒక కాలనీలో నిరుపేదలకు సుమారు 50 మందికి ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. జన్మదిన రోజున ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినందుకు అక్కడ ఉన్న పేదవారు, సుఖీభవ పౌండేషన్ వారు ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు సునీతకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పెడన ప్రెస్ క్లబ్ సభ్యులు, పడమట సాగర్, రౌతుల రాజేష్ ఉన్నారు.

## మిలాద్ ఉన్ నబీను శాంతియుతంగా జరుపుకోవాలి
## సీఐ నాగేంద్ర ప్రసాద్



**పెడన మేజర్ న్యూస్:** ఈనెల ఐదో తారీఖున జరగబోయే మిలాద్ ఉన్ నబీ పండగను శాంతియుత వాతావరణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ నాగేంద్ర ప్రసాద్ ముస్లిం మైనారిటీ పెద్దలకు సూచించారు. ఈ మేరకు పట్టణంలో గల ముస్లిం మైనారిటీ పెద్దలతో సానిక పోలీస్ స్టేషన్లో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఐదో తారీఖున రాబోయే విలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లింసు జరుపుకోబోయే ర్యాలీ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని అన్నారు. ఒకవేళ ఏమైనా కావాల్సినయ సంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. సత్యనారాయణ ముస్లిం మైనార్టీ పెద్దలు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ, నందిగామ రూరల్, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999